teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 268 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 2 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

నిర్వాసితులకు ఆర్థిక సాయం కోసం నిధులు విడుదల

ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు





రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసి

## కులగణన నివేదిక సిద్ధం

తుది రిపోర్టును సమర్పించనున్న ప్లానింగ్ కమిషన్

.. వివరాలు 2లో




# రాష్ట్రంపై కరుణ చూపని కేంద్ర బడ్జెట్

## అటుకేక్కిన రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి

రూ. 1.65 లక్షల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలు

ఇద్దరు కేంద్ర మంత్రులున్నా వచ్చింది సున్నా

కేంద్ర హెూంశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ దమ్మిడీ విదిల్చలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు వెళ్లి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రూ. 1.65 లక్షల కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపితే ఒక్క రూపాయి కూడా విదిల్చకపోవడం గమనార్హం.

## ఆర్టీఐ కమీషనర్ల నియామకానికి అడ్డేంటి..?






02

హక్కును అమలు చేయడానికి.. ఉన్న ఇక్కట్లేంటి

సంవత్సరాలు గడుస్తున్నా.. సందర్భం రాలేదా..!

కాలయాపన చేయడానికి సరైన కారణాలేమున్నాయ్

ఆర్టిఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్



బడ్జెట్ పై స్పందించిన

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

కేంద్రం సంస్కరణలపై తెలంగాణకు భాగస్వామ్యం

.. వివరాలు 2లో




తల్లిదండ్రులను కలవరపెడుతున్న

## ఫుడ్ పాయిజన్ ఘటనలు

ఎన్ఐఎన్ సహకారం కోరిన సర్కార్

02

## కేబినెట్ భేటీపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టత

ఫిబ్రవరి 5న సమావేశం ఉంటుందని వెల్లడి



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ భేటీపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టత ఇచ్చారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి 5వ తేదీన ఉదయం కేబినెట్ సమావేశం ఉంటుందని వెల్లడించారు. అనంతరం అదే రోజున మధ్యాహ్నం అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్లు, కులగణనపై

మిగతా 2 లో

# కేబినెట్ మంత్రులతో సీఎం రేవంత్ అత్యవసర భేటీ

అత్యవసర సమావేశంపై రాష్ట్రంలో సర్వత్రా చర్చ



తెలంగాణ రాష్ట్రంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి తన కేబినెట్ మంత్రులతో అత్యవసర భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో, కేబినెట్ మంత్రులు మాత్రమే పాల్గొన్నారు. అయితే ఈ సమావేశానికి అధికారులు రావొద్దని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ అత్యవసర సమావేశంపై రాష్ట్రంలో సర్వత్రా చర్చ జరుగుతుంది.

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పాలన సంవత్సరం పూర్తి చేసుకున్న క్రమంలో పాలనపై చర్చించే అవకాశం ఉన్నట్లు పలువురు అంచనా వేస్తున్నారు. అలాగే పార్టీలో జరుగుతున్న కీలక పరిమాణలపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తుంది. అలాగే త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు ఓటములపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలుస్తుంది. అలాగే ఈ రోజు ఉదయం నగర శివారులో 10 మంది ఎమ్మెల్యేలు ఓ మంత్రికి వ్యతిరేకంగా రహస్య సమావేశం అయినట్లు వార్తలు వస్తున్న క్రమంలో సీఎం రేవంత్ రెడ్డీ ఈ అత్యవసర సమావేశాన్ని నిర్వహించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



## జాతీయ పార్టీలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవ్

మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువు

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడి

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): జాతీయ పార్టీలు ఎప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవని మరోసారి కేంద్ర బడ్జెట్‌తో మరోసారి రుజువైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీల నుంచి చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఆ 16 మంది కలిసి కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు

మిగతా 2 లో

## కేంద్ర బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

దేశ సమ్మిళిత వృద్ధిని పట్టించుకున్నట్లు లేదు

ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు

ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ 2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్

మిగతా 2 లో

## శాసనమండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశాలు




హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి

మిగతా 2 లో

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండు సున్నా: కేటీఆర్

కేటీఆర్ విమర్శలపై ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ నుంచి కాంగ్రెస్, బీజేపీలకు 16 మంది ఎంపీలు

మిగతా 2 లో




# ఆర్టీఐ కమీషనర్ల నియామకానికి అడ్డెంటి..?




హక్కును అమలు చేయడానికి.. ఉన్న ఇక్కట్లేంటి

సంవత్సరాలు గడుస్తున్నా.. సందర్భం రాలేదా..!

కాలయాపన చేయడానికి సరైన కారణాలేమున్నాయ్

ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్

తెలంగాణ రాష్ట్రంలోని సమాచార కమిషన్ లో 2023 ఫిబ్రవరి నెలలో సమాచార కమిషనర్ల పదవీకాలం ముగియగా నాటి నుండి నేటి వరకు వారి స్థానాల్లో నూతన కమిషనర్లను నియమించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయి గత మరియు ప్రస్తుత ప్రభుత్వాలు. కాగా పౌరుల చట్టభద్ధమైన హక్కు అమలులో పరిశీలన, పర్యవేక్షణలో ప్రధాన పాత్ర పోషించే రాష్ట్ర సమాచార కమిషనర్లు లేక రాష్ట్రంలో హక్కు అమలు, దాని ఉనికిని కోల్పోతున్నది. పౌరులకు సమాచారం లభించడం అసాధ్యం అవుతున్నది. తెలంగాణ హైకోర్ట్ ప్రభుత్వాలను ప్రశ్నించినప్పటికి ఫలితం లేకపోయింది. హక్కుల అమలుపైనే చిత్తశుద్ధిలేని ఈ ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధిలో పాటుపడుతాయంటే నమ్మేదెలా.. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో సత్వరమే సమాచార కమిషనర్లను నియమించి ప్రజా, పౌరుల విశ్వాసాన్ని కాపాడుకోవాలి.

## కాలయాపన చేయడానికి సరైన కారణాలేమున్నాయ్

### ఆర్టీఐ సంరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి శేఖర్

తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరాల (సుమారు) పాటు ఒక చట్టభద్ధమైన (పౌర హక్కు) సమాచార హక్కును పారదర్శకంగా అమలు చేయడానికి ఏర్పాటు కాబడ్డ సమాచార కమీషన్లో పాలకులు, పరిశీలకులు లేకపోవడం, నియమించకపోవడం తీవ్ర అశ్చర్యానికి గురిచేస్తున్నది. పదవీ విరమణ ఐన 6 నెలలలోపు కమిషనర్ల నియామకం చేయాలని చట్టం చెప్తున్నా.. సుమారు 2 సంవత్సరాల కాలం పాటుగా ఒక్క కమిషనర్ ని కూడా నియమించకపోవడం ఎన్నో అనుమానాలకు దారి తీస్తున్నది. మచ్చుకు ఆలోచించినా ప్రజా పాలనలో పాలకులు ప్రధానంగా పౌర హక్కులను కాపాడాలి.. కానీ పౌరులకు వజ్రాయుధం లాంటి ఈ సమాచార హక్కు విషయంలో పరిపూర్ణ స్థాయి అమలు, వినియోగంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపకపోవడం ప్రజా పాలనకు ప్రశ్నర్థకంగా మారింది. కమిషనర్ల నియామకానికి సుధీర్ఘ కాలంగా కాలయాపనకు కారణాలు ఏంటి అని పరిశీలిస్తే సరైన సమాధానమే కానరావడంలేదు.. ఎటు చూసిన నిర్లక్ష్యం లేదా నీరుగార్చడం లాంటి సందేహలే గొచరిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాపాలనలో ప్రధాన అంశం పౌర హక్కుల రక్షణ, అమలు, వినియోగం అనేది ప్రభుత్వాలు గుర్తించి అమలుకు చర్యలు తీసుకోవాలి. సమాచార కమిషనర్లను త్వరితగతిన నియమించాలి.



రెడ్డి శేఖర్
సమాచార హక్కు చట్టం సంరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

## తల్లిదండ్రులను కలవరపెడుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు

### ఎన్ఐఎన్ సహకారం కోరిన సర్కార్




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వం-సగా జరుగుతోన్న ఫుడ్ పాయిజన్ ఘటనలు విద్యార్థుల తల్లిదండ్రులను తీవ్రంగా కలవర పెడుతున్నాయి. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ప్రాణాలు కోల్పోతున్నారు. దీంతో విద్యార్థులను సర్కార్ బడికి పంపాలంటే సంకోచిస్తున్నారు. ఈ క్రమంలోనే రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఈ మేరకు హాస్టళ్లు, గురుకులాల్లో ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాలకు పాటించేందుకు ఎన్ఐఎన్ సహకారం తీసుకోనుంది. రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 268 విద్యా సంస్థ ఉన్నాయి. అందులో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 1.70 లక్షల మంది విద్యార్థులున్నారు. వారి అందరికీ ప్రతి రోజూ భోజనంతో పాటు స్నాక్స్‌ను అందించే కామన్ డైట్ ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించింది. ఈ మధ్య కాలంలో పలు చోట్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు కొన్నిచోట్ల ఆహారంలో నాణ్యత లోపించిందనే ఫిర్యాదులు తల్లిదండ్రులతో పాటు సోషల్ మీడియాలో విపరీతంగా వార్తలు రావడంతో సర్కార్ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. ఆహార నాణ్యతతో ప్రమాణాలతో పాటు సిబ్బంది పాటించాల్సిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిజర్ రూపొందించేందుకు ప్రభుత్వం ఎన్ఐఎన్ సహకారం కోరింది. వీటితో పాటు సిబ్బందికి తగిన శిక్షణ మాడ్యూల్‌ను ఇచ్చి అభివృద్ధి చేయాలని ఎన్ఐఎన్‌ను ప్రభుత్వం కోరింది.

## రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసి కుల గణన నివేదిక సిద్ధం

హైదరాబాద్, జనవరి 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన కుల గణన సర్వే ఇప్పటికే పూర్తి అయిన విషయం తెలిసిందే. ప్లానింగ్ కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసి నివేదికను సిద్ధం చేసింది. ఈ తుది రిపోర్టును ఫిబ్రవరి 2వ తేదీన కేబినెట్ సబ్ కమిటీకి ప్లానింగ్ కమిషన్ సమర్పించనుంది. ఈ నేపథ్యంలో కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆయన ఛాంబర్లో కమిటీ భేటీ కానుంది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు దామోదర రాజ నర్సింహా, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, మల్లు రవి హాజరు కానున్నారు. ఈ భేటీలో ప్లానింగ్ కమిషన్ సమర్పించిన కుల గణన నివేదికపై కమిటీ చర్చించనుంది. అనంతరం ఫిబ్రవరి 5వ తేదీ ఉదయం తెలంగాణ కేబినెట్ సమావేశమై కులగణన రిపోర్టుకు ఆమోదం తెలపనుంది. అదే రోజు మధ్యాహ్నం అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కులగణన నివేదికను ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. నివేదికపై చర్చ అనంతరం కుల గణన రిపోర్టుకు అసెంబ్లీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. కుల గణన నివేదికకు ఆమోదం లభించిన తర్వాత దాని ఆధారంగా బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## బడ్జెట్ పై స్పందించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): బడ్జెట్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రం ఏ సంస్కరణ తీసుకువచ్చినా తెలంగాణకు భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. తెలంగాణలో పది లక్షలకుపైగా ఎంఎస్ఎంఈ ఉన్నాయి. స్టార్టప్ కంపెనీలకు కూడా లబ్ధి జరుగుతుంది.. ఐదేళ్లలో తెలంగాణ ఎంఎస్ఎంఈ లకు రూ.లక్షా 50 వేల కోట్లు రాబోతున్నాయని కిషన్‌రెడ్డి ప్రకటించారు. అర్బన్ ప్రాంతాలకు రూ.10వేల కోట్లు రాబోతున్నాయని వెల్లడించారు. అమృత్ పథకం ద్వారా 125 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్ అంకితం అని ప్రకటించారు. కాగా, దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా తయారీ రంగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర బడ్జెట్‌లో కీలక ప్రకటనలు చేసినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. సమ్మిళిత అభివృద్ధి, పరిశ్రమలకు మద్దతు ఇచ్చేలా కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. కొన్ని వస్తువులపై సుంకాలను తగ్గించినట్లు తెలిపారు. దీంతో ఎలక్ట్రానిక్స్, కీలక ఔషధాల ధరలు తగ్గనున్నాయని అన్నారు. మరికొన్ని వస్తువులపై మాత్రం కస్టమ్స్ డ్యూటీ ని పెంచినట్లు పేర్కొన్నారు. మరోవైపు కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కేంద్రం పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ప్రతిష్టాత్మక పథకాలకు కూడా బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. దీంతో తెలంగాణ బడ్జెట్‌పై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణ 2025-26 బడ్జెట్‌ను రూపొందించాలని ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశించినట్లు సమాచారం.

## కేబినెట్ భేటీపై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టత

మొదటి పేజీ తరువాయి

సుదీర్ఘ చర్చ జరుపబోతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం, సోమవారం కులగణనపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుందని అన్నారు. 5వ తేదీన కులగణనపై కేబినెట్‌లో ప్రభుత్వం నిర్ణయం ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఐకాన్ సిటీ హైదరాబాద్‌కు కేంద్రం ఏమిచ్చిందని ప్రశ్నించారు. బీజేపీ నేతలు భిక్షాటన చేయడం కాదు తెలంగాణకు ఏం ఇచ్చారో చెప్పాలని అడిగారు. కేంద్రంతో బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం చేసుకుందని రాష్ట్ర వాటా కోసం కేంద్రంపై పోరాటానికి మాతో బీఆర్ఎస్ కలిసిరావాలి మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కాగా, కేబినెట్ భేటీపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని శాఖల ముఖ్యకార్యదర్శులకు సమాచారం అందించారు. అవసరమైన సమాచారం సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలిచ్చారు.

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి గుండు సున్నా : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

ఉన్నా బడ్జెట్‌లో రాష్ట్రానికి తీసుకువచ్చింది గుండు సున్నా అని కేటీఆర్ చేసిన విమర్శలపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అవగాహన ఉన్నవారి గురించి ఏదైనా మాట్లాడగలం కానీ వార్తల కోసం మాట్లాడే వారి గురించి ఏం మాట్లాడుతామని విమర్శించారు. శనివారం ఢిల్లీలో ఈటల మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీసుకుంటున్న నిర్ణయాల ఫలితాలను ప్రజలు అర్థం చేసుకుని దేశవ్యాప్తంగా పట్టం కడుతుంటే అది చూసి ఓర్వలేని వారు మాత్రమే బడ్జెట్‌పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, జల్ జీవన్ మిషన్ వంటి కార్యక్రమాలు అందరికీ ఉపయోగపడతాయని, స్పెషల్‌గా రాష్ట్రాలకు ఉండవని స్పష్టంచేశారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విపరీతమైన ద్వేషభావం కలుగుతోందని చెప్పారు. ప్రజల వ్యతిరేకత ఎమ్మెల్యేలకు అర్థం అవుతోంది కాబట్టే సొంత పార్టీలోని ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతున్నారని చెప్పారు. అతి తక్కువ కాలంలో ప్రజల్లో తేలిపోయింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. కూట్లె రాయి తీయనోడు ఏట్ల రాయి తీసిన చందంగా కాంగ్రెస్ పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తీరును చూసిన ప్రజలు ఇక బీజేపీని గెలిపించాలని చూస్తున్నారని తెలిపారు.

### ఇది ప్రజల బడ్జెట్

శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రజల బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఈటల అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజల గురించి ఆలోచిస్తున్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు. ఈ బడ్జెట్ యువతకు వరంగా మారుతుందన్నారు. కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం పెట్టుబడి సాయం అందిస్తున్నదని గుర్తుచేశారు. ఈ దేశంలో గ్రీన్ ఎనర్జీ పెంచేందుకు విండ్, సోలార్ ఎనర్జీని సబ్సిడీలతో ప్రోత్సహిస్తోందని తెలిపారు. తెలంగాణలో బొగ్గుగనులు ఉన్న ప్రాంతాలు బొందల గడ్డగా మారిపోయాయని, భూగర్భజలాలు అడుగంటిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. భూకంపాలు వచ్చే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, దేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని బొగ్గుతో తయారయ్యే ఎనర్జీని కాదని గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తే ప్రతిపక్షాలు స్వాగతించకపోవడం బాధాకరమని విమర్శించారు.

## కేంద్ర బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

మొదటి పేజీ తరువాయి



ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ నవీంక్షించుకోవాలని కోరుతున్నామని అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని తెలిపారు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వం అంటూ మండిపడ్డారు.

### తెలంగాణకు చోటు లేదా

2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు. 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా? యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారు? బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? ఇది కేంద్ర బడ్జెట్‌లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌లాగా ఉంది. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు? తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది” అంటూ విమర్శలు గుప్పించారు.

### మరోసారి మోసపోయాం

కేంద్ర జీడీపీకి 5.1 శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోసపోయిందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణకు నిధులు రాబట్టుకోవడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తీరిగ్గా తేరుకొని, బడ్జెట్‌కు పది రోజుల ముందు 40 వేల కోట్లు కావాలని తూతూ మంత్రంగా లేఖ రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు పూర్తిగా విఫలమయ్యారని వ్యాఖ్యలు చేశారు. ఏడాది కాలంలో 30 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారని ఏం సాధించారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రంపై కరుణ చూపని “కేంద్రం” బడ్జెట్




తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోంశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ దమ్మిడీ విదిల్చలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు మార్లు వెళ్లి ప్రధాన మంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి రూ. 1.65 లక్షల కోట్ల పనులకు ప్రతిపాదనలు పంపితే ఒక్క రూపాయి కూడా విదిల్చకపోవడం గమనార్హం. మూడు ఏఐ సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అందులో హైదరాబాద్ పేరు లేకపోవడం నిరాశకు గురి చేసింది. నిర్మలా సీతారామన్ స్పీచ్లో బయ్యారం స్టీల్ ప్లాంట్, హైదరాబాద్ - నాగ్ పూర్ కారిడార్, మెగా లెదర్ పార్కు అంశాలను ప్రస్తావించలేదు. మెట్రో రెండో దశ విస్తరణకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని కూడా కేంద్రం అటకెక్కించింది. ముచ్చర్లలో ఏర్పాటు చేయబోయే ఫ్యూచర్ సిటీకి నిధులు ఇవ్వలేదు. దీంతో పాటు ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉంటున్న పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించడంతోపాటు నిధులు ఇవ్వాలని కోరినా కేంద్రం పట్టించుకోలేదు. ఐటీఐఆర్ ను అటకెక్కించింది. నదుల అనుసంధానాన్ని కీలకమైన అంశంగా భావిస్తున్న కేంద్ర ప్రభుత్వం మూసీ-గోదావరి లింకేజీకి నిధుల అంశాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా ఒక్క రూపాయి కూడా తేలేక పోయారనే విమర్శలు వస్తున్నాయి.

## జాతీయ పార్టీలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేవ్

మొదటి పేజీ తరువాయి

తెచ్చింది అక్షరాల గుండు సున్నా అని తీవ్ర స్థాయి-ంలో ధ్వజమెత్తారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన రేవంత్ రెడ్డి బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల ఇవాళ ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. వరుసగా రెండో ఏడాది తెలంగాణకు చిల్లి గవ్వ కూడా తీసుకురాలేకపోయిన బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీలకు చెందిన ఎంపీలు తెలంగాణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. స్వీయ రాజకీయ అస్తిత్వమైన బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ హక్కులను, జాతి ప్రయోజనాలను కాపాడగలుగుతుందని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పిన మాట శనివారం మరోసారి గుర్తుకు వస్తుందన్నారు. లోక్ సభలో తెలంగాణ పార్టీ అయినా%ఇ% బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకుంటే జరిగే నష్టం ఏమిటో ప్రజల గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్‌లో ప్రాంతీయ పార్టీలకు బలమున్న బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు దక్కిన ప్రాధాన్యం చూసి జాతీయ పార్టీలను గెలిపిస్తే తెలంగాణను నిండా ముంచారని ప్రజలకు అర్థం అయ్యిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 30 సార్లు ఢిల్లీకి పోయింది తెలంగాణకు నిధులు తెచ్చేందుకు కాదని, తెలంగాణ నుంచి ఢీల్లీకి మూటలు మోసేందుకేనని ఈ రోజు తెలిపోయిందన్నారు. కాంగ్రెస్ సీఎంగా ఉంటూ బీజేపీకి గులాంగిరీ చేస్తూన్న బడే భాయ్- చోటే భాయ్ అనుబంధంతో తెలంగాణకు నయాపైసా లాభం లేదని తేలిపోయిందన్నారు. తెలంగాణ నుంచి మరో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు గెలిచినా వారితో కూడా రాష్ట్రానికి దక్కింది గుండు సున్నానే అన్నారు. కేవలం ఢిల్లీ బాసులను ప్రసన్నం చేసుకునే పని తప్ప ఏనాడూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించిన పాపాన పోలేదన్నారు. కేంద్ర బడ్జెట్‌కు తెలంగాణకు రావాల్సిన వాటా గురించి పోరాడిన దాఖలు లేకపోవడం వల్లనే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కేటీఆర్ మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ, కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణకు నిధులు తేస్తామంటూ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ గెలిచినా, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా తెలంగాణకు ఒక్క నయా పైసా తీసుకురాలేకపోయారన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు తమ రాష్ట్రాలకు నిధుల వరద పారిస్తుంటే తెలంగాణ బీజేపీ ఎంపీలు, నిస్సహాయ మంత్రులు చేతకాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు నిధులు తేలేని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## శాసనమండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

మొదటి పేజీ తరువాయి

సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లలతో వీడియో కాన్ఫరెన్స్ద్వారా సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ.. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలని అన్నారు.

### పార్టీల ప్రకటనలకు తొలగించండి

అలాగే రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని చెప్పారు. అంతేగాక శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటిని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని సీఈవో తెలిపారు. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసీఎంసీ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని చెప్పారు.

### పోలింగ్ అధికారులను గుర్తించండి

పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనల ప్రకారం జారీ చేయాలని, ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ఇక ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని, శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని వివరించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ, చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

### నామినేషన్ల స్వీకరణ అక్కడే

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసీసీ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీఎస్టీ, వీవీటీ మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని, పట్టభద్రులు, ఉపాధ్యాయులు కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- మెదక్- నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు, టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్‌లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.

# మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): మూసీ నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నిర్వాసితులకు ఆర్థిక సాయం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు రూ.37 కోట్ల 50 లక్షలు ఫండ్స్ విడుదల చేస్తూ శనివారం (ఫిబ్రవరి 1) పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ పరివాహక ప్రాంతం నుంచి ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.25 వేల ఆర్థిక సహాయం చేస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. శనివారం (ఫిబ్రవరి 1)15 వేల కుటుంబాలకు రూ.25 వేల చొప్పున సర్కార్ నిధులు విడుదల చేసింది. మూసీ నిర్వాసితులు ఇండ్లు ఖాళీ చేసే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. మురికి కూపంలో మునిగిపోయిన మూసీ నదిని పునరుజ్జీవం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మూసీని ప్రక్షాళన చేసి సుందరీకరణ చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసింది. ఇందులో భాగంగానే మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేసిన వారిని ప్రభుత్వం ఖాళీ చేయిస్తోంది. వారి మరో చోట పునరావాసం కల్పించడంతో పాటు.. ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేస్తోంది.

# ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఉపాధ్యాయుల శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లాలోని 13 మండలాల పరిధిలో 2304 మంది ఓటర్లు ఉన్నారని, 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, పర్యవేక్షకులు రంజిత్ తదితరులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు
జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఈఓ అన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని అమలు చేయాలి**

**ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ**

**ఎమ్మెల్సీ ఎన్నికలపై జిల్లా కలెక్టర్ లతో వీసీ ద్వారా సమీక్షించిన సీఈఓ**



మహబూబాబాద్ జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారీ తో కలసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్నీ, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి, వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 16 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 1658 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టం గా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జెడ్.పి సీ.ఈ.ఓ పురుషోత్తం, ఆర్.డి.ఓ కృష్ణవేణి, డి.పి.ఓ హరిప్రసాద్, సి.పి.ఓ సుబ్బారావు, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి




**ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**రాయ బండి పాండురంగ చారి**

హనుమకొండ, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): ఏఐసిటియు వరంగల్ హనుమకొండ జిల్లాల జనరల్ బాడీ సమావేశం ఏఐసిటియు వరంగల్ జిల్లా కార్యదర్శి జగదీశ్వర్ అధ్యక్షతన ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వద్ద జరిగింది. ఈ సమావేశం కి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐసిటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయబండి పాండురంగచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక విధానాలైన 44 లేబర్ కోడ్ లను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ తప్పుడు విధానాలను ఏఐసిటియు కార్మికులు త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ప్రైవేటీకరణ చేయటాన్ని ఉపసంహరించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఏ ఎల్ వో, ఏసిఎల్, డీసీఎల్, జేసిఎల్ ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి. అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి. వెల్ఫేర్ బోర్డును ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐసిటియు రాష్ట్ర అధ్యక్షులు నర్రా ప్రతాప్, జిల్లా ఇంచార్జ్ గోనె కుమార్ స్వామి, వరంగల్ జిల్లా ఏఐసిటియు అధ్యక్షులు ఎండి మాసూక్, ఏఐసిటియు హనుమకొండ జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాసరావు, అధ్యక్షులు మంద భద్రయ్య, ఏఐసిటియు కోశాధికారి కూతు-రు ఇంద్రారెడ్డి, కమిటీ సభ్యులు మట్టెడ మొగిలి, ఎన్ రవి, ఐతం నగేష్, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్హెచ్ఆర్సి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్

**జిల్లా అధ్యక్షులు నాగార్జున ఆధ్వర్యంలో ఆవిష్కరణ**

**ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు క్యాలెండర్ అందజేత**





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ క్యాలెండర్ను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ జనరల్ సెక్రెటరీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు మద్రపు నాగార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్వి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఇరువురు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ చేసే ముఖ్య ఉద్దేశాలను కమిటీ నాయకుల ద్వారా తెలుసుకుని వారిని అభినందించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు క్యాలెండర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఉపాధ్యక్షులు పితంబర ఈశ్వరరావు, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి వీరమల్ల రామ్మూర్తి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్ లీల భవాని, వివిధ మండలాల అధ్యక్షులు కళ్యాణ్, మమత, లోకేష్, సుజాత, లక్ష్మీ భవాని తదితరులు పాల్గొని జిల్లా కేంద్రంలో ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని అమలు చేయాలి**

**ఎన్నికలపై జిల్లా కలెక్టర్ లతో వీసీ ద్వారా సమీక్షించిన సీఈఓ**





ములుగు జిల్లా, ఫిబ్రవరి 01 (తీన్మార్ న్యూస్): శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జితో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 09 మండలాల పరిధిలో 625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.12.75 లక్షల వరకు పన్ను ఎలా పడదంటే?

**దేశంలో వేతనజీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్ చెప్పారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించక్కర్లేదని వెల్లడించారు. ప్రామాణిక తగ్గింపుతో (స్టాండర్డ్ డిడక్షన్) కలుపుకొంటే రూ.12.75 లక్షల వరకు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించనవసరం లేదని చెప్పారు. కొత్త పన్ను విధానంలో శ్లాబులు సైతం సవరించారు. అయితే, రూ.12 లక్షల వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదంటూనే రూ.4 లక్షల- రూ.8 లక్షల వరకు ఆదాయంపై 5 శాతం పన్ను వర్తిస్తుందని చెబుతుండడంతో పలువురు అయోమయానికి లోనవుతున్నారు. ఇది తెలియాలంటే పన్ను లెక్కింపు విధానం గురించి తెలియాలి.**

కొత్త పన్ను విధానంలో పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి మినహాయింపులూ ఉండవు. ఒక ఏడాదిలో వచ్చే స్థూల ఆదాయంపై పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక



ఉద్యోగి వేతనం ఏడాదికి రూ.12.75 లక్షలు అనుకుంటే అందులో ప్రామాణిక తగ్గింపు రూ.75 వేలు తొలగిస్తారు. ఇప్పుడు రూ.12 లక్షలను పన్ను ఆదాయంగా పరిగణిస్తారు. ఈ పరిమితి వరకు వర్తించే పన్నును ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87ఏ కింద రిబేట్‌ను మినహాయిస్తారు. అంటే మాఫీ చేసినట్లే. తాజా బడ్జెట్‌లో ఈ రిబేట్‌ను రూ.60 వేలుగా నిర్ణయించారు. కాబట్టి రూ.12.75 లక్షల వరకు ఎలాంటి పన్నూ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే స్థూల ఆదాయం రూ.12.75 లక్షలకు ఒక్క రూపాయి దాటినా రిబేటు వర్తించదు. పన్ను శ్లాబుల ప్రకారం పన్ను చెల్లించాల్సి వస్తుంది. ప్రస్తుతం కొత్త పన్ను విధానంలో పన్ను వర్తించని ఆదాయం రూ.7.75 లక్షలుగా (ప్రామాణిక తగ్గింపు రూ.75వేలుతో కలిపి) ఉంది. సెక్షన్ 87ఏ కింద రిబేట్ రూ.25వేలుగా ఉంది.

### రూ.12 లక్షల ఆదాయంపై పన్ను లెక్కింపు ఇలా..

ఆదాయపు పన్ను లెక్కింపును మరింత సులభంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిద్దాం. వ్యక్తి ఆదాయం రూ.12.75 లక్షలు అనుకుందాం. రూ.75 వేలు ప్రామాణిక తగ్గింపును మినహాయిస్తే పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ.12. లక్షలు అవుతుంది. దీనిపై శ్లాబుల ప్రకారం పన్ను వర్తింపజేస్తే దాదాపు రూ.60 వేలు చెల్లించాల్సి ఉంటుంది. అదెలాగంటే.. రూ.0-4 లక్షలు - సున్నాబీ రూ.4- 8 లక్షలు - 5 శాతం (రూ.20 వేలు) రూ.8-12 లక్షలు - 10 శాతం (రూ.40 వేలు). అంటే మొత్తం రూ.60 వేలు వాస్తవానికి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. సెక్షన్ 87ఏ కింద రిబేట్ మినహాయిస్తే చెల్లించాల్సి పన్ను సున్నా అవుతుంది.





### శ్లాబుల మార్పుల వల్ల ఎవరికెంత లాభం?

కొత్త పన్ను విధానంలో తాజా మార్పుల వల్ల రూ.12 లక్షల ఆదాయం పొందుతున్నవారికి రూ.80వేలు మేర ఆదాయపు పన్ను లబ్ధి చేకూరుతుందని నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో తెలిపారు. రూ.18 లక్షలు ఆదాయపు పొందుతున్న వారికైతే రూ.70 వేలు (ప్రస్తుతం 30 శాతం పన్ను అమలౌతోంది) మేలు చేకూరుతుందన్నారు. అదే రూ.25 లక్షలు ఆదాయం ఉన్న వారికి సవరించిన శ్లాబుల ప్రకారం దాదాపు రూ.1.10 లక్షలు లబ్ధి జరుగుతుందన్నారు. దీనివల్ల ప్రత్యక్ష పన్ను వసూళ్ల రూపంలో లక్ష కోట్ల రూపాయలు, పరోక్ష పన్నుల రూపంలో రూ.2600 కోట్లు ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని నిర్మలా సీతారామన్ తెలిపారు.

# కృత్రిమ మేధ రేసులోకి భారత్..!

ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధ(ఏఐ)లో రేసు జోరందుకుంటోంది. టెక్నాలజీలు వేగంగా మారుతున్నాయి. భారత్ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న సాఫ్ట్‌వేర్ రంగాన్ని భవిష్యత్తులో ఏఐ శాసించనుంది. ప్రస్తుతం జీడీపీలో దాదాపు 7.5శాతం ఈ ఒక్క రంగం నుంచే లభిస్తోంది. 2025 నాటికి ఇది 10శాతానికి చేరొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీనికితోడు ఎడ్యూటెక్ రంగంలో 2030నాటికి ఏఐ మార్కెట్ విలువ 80 బిలియన్ డాలర్లుంటుందని అంచనా.





### భారత్ అడుగులు..

ఈ నేపథ్యంలోనే భారత్ కృత్రిమ మేధ హబ్ అవ్వడానికి అవసరమైన యత్నాలను వేగవంతం చేసింది. దీనిలో భాగంగా రూ.500 కోట్లతో ఏఐ ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. "ప్రపంచ వ్యాప్తంగా పరిశ్రమలను ఏఐ పూర్తిగా మార్చేస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఏఐ రీసెర్చి, ఇతర అప్లికేషన్లలో ఆదిపత్యం ప్రదర్శించడం అవసరం" అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం, ఆరోగ్యం, సస్టైనబుల్ సిటీస్ రంగాల్లో ఇటువంటి కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించారు. తాజాగా ప్రతిపాదించిన ఎక్స్‌లెన్స్ సెంటర్ విద్యాప్రయోజనాల కోసం వినియోగించనుండటం గమనార్హం. భారత్‌కు మరో 10 నెలల్లో సొంతంగా లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం) వస్తుందని ఇటీవలే ఐటీ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇది సొంత టెక్స్ట్‌ను జనరేట్ చేయడం, ఇతర పనులు చేసే ప్రోగ్రామ్. ఇది ఒక రకమైన మెషిన్ లెర్నింగ్. చాట్‌జీపీటీ, డీప్‌సీక్ మోడల్స్ వలే ఇది పనిచేస్తుంది.

### ప్రస్తుతం భారత్ ఎక్కడ..?

ప్రస్తుతం భారత్‌లో ఏఐ మోడల్ 10,000 జీపీయూలను దాటింది. 18,600 జీపీయూలను లక్ష్యంగా పెట్టుకొంది. ప్రస్తుతం డీప్‌సీక్ 2,000 జీపీయూలు, చాట్‌జీపీటీ 4 వెర్షన్‌ను 25,000 జీపీయూలతో అభివృద్ధి చేశారు. ఆరుగురు ప్రధాన డెవలపర్లు కలిసి భారత్‌కు చెందిన ఏఐ మోడల్‌పై పనిచేస్తున్నారు. దీని సంబంధించి తొలి వెర్షన్ అందుబాటులోకి వచ్చేసరికి 4-10 నెలలు పట్టొచ్చు.

### దూసుకెళుతున్న అమెరికా, చైనా..

2030 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యస్థకు ఏఐ నుంచి 15.7 ట్రిలియన్ డాలర్ల ఆదాయాలు రానున్నాయని అంచనాలున్నాయి. ఇప్పటికే చైనా, అమెరికాలు ఈ రంగంలో హెూరాహెూరీగా తలపడుతున్నాయి. డీప్‌సీక్ పేరిట చైనా తీసుకొచ్చిన జీపీటీ .. అమెరికా అధిపత్యానికి గండికొట్టింది.

# కొత్త పన్ను శ్లాబులతో రూ.1.10లక్షల ఆదా

## మీ ఆదాయానికెంత?

కొత్త పన్ను విధానాన్ని కేంద్రం మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దింది. రూ.12 లక్షల వరకు ఆదాయంపై ఎలాంటి పన్నూ ఉండబోదని ప్రకటించింది. దీంతో ఏడాదికి రూ.12 లక్షలు ఆదాయం సంపాదిస్తున్న వారు రూ.80 వేలు వరకు ఆదా చేసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం గణాంకాలు చెబుతున్నాయి. అదే ఏడాదికి రూ.24 లక్షలు, అంతకంటే ఎక్కువ సంపాదిస్తుంటే రూ.1.10 లక్షల కంటే ఎక్కువ ఆదా చేసుకోవచ్చని కేంద్రం చెబుతోంది. ఈ మేరకు ఏయే ఆదాయ వర్గాలకు ఎంతెంత లబ్ధి చేకూరుతుందో ఓ టేబుల్‌ను విడుదల చేసింది.

### రూ.12.75 లక్షల వరకు పన్ను ఎలా పడదంటే?

2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.12.75 లక్షల వరకు (రిబేట్‌తో కలుపుకొని) ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఆపై ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా రిబేట్ వర్తించదు. కాబట్టి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ మీ వార్షికాదాయం 13 లక్షలు అనుకుంటే రూ.25వేలు ఆదా చేసుకోవచ్చని కేంద్రం చెబుతోంది.





రూ.14 లక్షలైతే రూ.30వేలు, రూ.15 లక్షలైతే రూ.35వేలు, రూ.16 లక్షలైతే రూ.50వేలు, రూ.17 లక్షలైతే రూ.60వేలు ఆదా చేసుకోవచ్చని చెబుతోంది. రూ.18 లక్షల వార్షికాదాయం ఉన్నవారు రూ.70వేలు, రూ.19 లక్షల వార్షికాదాయం ఉన్న వారు రూ.80వేలు, రూ.20 లక్షలైతే రూ.90వేలు మిగులుతుంది. రూ.21 లక్షలు వార్షికాదాయం ఉంటే రూ.95వేలు, రూ.22 లక్షలుంటే రూ.1 లక్ష, రూ.23 లక్షలుంటే రూ.1.05 లక్షలు, రూ.24 లక్షలు ఆపై మొత్తంపై రూ.1.10 లక్షల వరకు ఆదా అవుతుందని చెబుతోంది.





# ఎన్‌పీఎస్ వాత్సల్యకు పన్ను ప్రయోజనాలు.. వారికి మాత్రమే!


ఎన్‌పీఎస్ వాత్సల్య పథకం చందాదారులకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గుడ్‌న్యూస్ చెప్పారు. ఎన్‌పీఎస్ చందాదారుల తరహాలో సెక్షన్ 80సీసీడీ (1బి) కింద పన్ను ప్రయోజనాలను కల్పించారు. ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో పన్ను ప్రయోజనాలను జోడించింది. అయితే, పాత పన్ను చెల్లింపుదారులకు మాత్రమే. కొత్త పన్ను విధానంలో ఈ మినహాయింపులు వర్తించవు. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షలతో పాటు సెక్షన్ 80సీసీడీ(1బి) కింద అదనంగా ఎన్‌పీఎస్ కింద చేసే చెల్లింపులకు రూ.50వేలు మినహాయింపు పొందొచ్చు. ఇదే మినహాయింపు ఇకపై ఎన్‌పీఎస్ వాత్సల్యకు కూడా వర్తిస్తుంది. అంటే చిన్నారుల పేరు మీద తల్లిదండ్రులు లేదా గార్డియన్ చెల్లింపులు చేస్తే పాత పన్ను విధానంలో గరిష్ఠంగా రూ.50వేల వరకు మినహాయింపు పొందొచ్చు. పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారి కోసం గత బడ్జెట్‌లో ఈ ఎన్‌ఎపీఎస్ వాత్సల్య పథకాన్ని ప్రకటించారు. సెప్టెంబర్‌లో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. 18 ఏళ్లలోపు మైనర్ల పేరు మీద దీన్ని తెరవొచ్చు. కనీసం రూ.1000తో మదుపు చేయొచ్చు. పిల్లల వయసు 18 ఏళ్లు దాటాక అది సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాగా మారుతుంది. పదవీ విరమణ తర్వాత (60 ఏళ్లు) ఎన్‌పీఎస్ నిధిలో 60 శాతాన్ని ఒకేసారి వెనక్కి తీసుకోవచ్చు. మిగతా 40 శాతంతో తప్పనిసరిగా యాన్యుటీ పథకాలను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. దీని ద్వారా పదవీ విరమణ తర్వాత పింఛను పొందేందుకు వీలవుతుంది.

# త్వరలో అసెట్ మానిటైజేషన్ జాబితా విడుదల : డీఈఏ





ప్రస్తుతం ప్రభుత్వ సంస్థల వద్ద పడిఉన్న ఆస్తులను మానిటైజ్ చేసి ఆదాయం సంపాదించే కార్యక్ర మాన్ని కొనసాగి స్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ సెక్రటరీ అజయ్ సేథ్ పేర్కొన్నారు. దీనికి సంబంధించిన జాబితాను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు. అదే సమయంలో నేషనల్ సేవింగ్స్ స్కీమ్‌లోకి నిధుల రాక పెరిగితే మార్కెట్ నుంచి రుణ సేకరణలు తగ్గుముఖం పడతాయన్నారు. తాజాగా కేంద్ర ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో మాత్రం ఆస్తుల విక్రయం, అసెట్ మానిటైజేషన్ నుంచి రూ.47 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. గతేడాది ఆశించిన రూ.50 వేల కోట్ల కంటే ఇది తక్కువ కావడం గమనార్హం. ప్రత్యేకంగా ప్రభుత్వ ఆస్తుల నుంచి పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాలను పెట్టుకోకూడదన్న వ్యూహాన్ని ఈ బడ్జెట్‌లోనూ కొనసాగించారు. ఐడీబీఐ బ్యాంక్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణ కొనసాగుతుంది. ఇప్పటికే బిడ్డర్లు గుర్తించి రిజర్వ్ బ్యాంక్ ఆమోదించడంతో 2026 ఆర్థిక సంవత్సరంలో కూడా ఇది ముందుకెళుతుందని స్పష్టమైంది. ఇక బీఈఎంఎల్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హెచ్ఎల్ఎల్ లైఫ్‌కేర్, ప్రాజెక్ట్ అండ్ డెవలప్‌మెంట్ ఇండియాలో వాటాల విక్రయాలు కొనసాగుతాయి. ఇక కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ మొదలుకాలేదు. భారత్ పెట్రోలియం, పవన్ హాన్స్‌కు సంబంధించినవి మాత్రం పక్కనపెట్టారు.



# 7 శాతం పడ్డ టాటా మోటార్స్ దేశీయ వాహన అమ్మకాలు

2025 జనవరిలో మొత్తం దేశీయ విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 7 శాతం క్షీణించి 78,159 యూనిట్లకు పడిపోయాయని, గత ఏడాది ఇదే కాలంలో 84,276 యూనిట్లు విక్రయించినట్లు టాటా మోటార్స్ ఒక ప్రకటనలో తెలిపింది. 2025 జనవరిలో తమ మొత్తం వాహనాల పంపిణీ కూడా ఏడాది ప్రాతిపదికన 7 శాతం క్షీణించి 80,304 యూనిట్లకు పరిమితమైందని టాటా మోటార్స్ శనివారం వెల్లడించింది. 2024, జనవరిలో మొత్తం 86,125 యూనిట్లను పంపిణీ చేసినట్లు కంపెనీ పేర్కొంది. 2024, జనవరిలో 32,092 వాణిజ్య వాహనాలను విక్రయించగా 2025, జనవరిలో మొత్తం వాణిజ్య వాహనాల విక్రయాలు 31,988 యూనిట్లతో స్థిరంగా ఉన్నాయని కంపెనీ తెలిపింది. మొత్తం ప్రయాణీకుల వాహనాల పంపిణీ ఏడాది ప్రాతిపదికన 11 శాతం క్షీణించి 48,316 యూనిట్లకు చేరింది. గతేడాది జనవరిలో 54,033 యూనిట్ల పంపిణీ జరిగినట్లు సంస్థ పేర్కొంది.





# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు..

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. బడ్జెట్ నేపథ్యంలో ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. రోజంతా లాభ-నష్టాల మధ్య కదలాడిన సూచీలు చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి. సెన్సెక్స్ 5 పాయింట్ల లాభంతో, నిఫ్టీ 26 పాయింట్ల నష్టంతో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 77,637.01 (క్రితం ముగింపు 77,500.57) వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. బడ్జెట్ నేపథ్యంలో తీవ్ర ఊగిసలాటకు లోనైంది. ఇంట్రాడేలో 77,006.47 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 5 పాయింట్ల లాభంతో 77,505.96 వద్ద ముగిసింది. నిఫ్టీ 26 పాయింట్లు క్షీణించి 23,482 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో జొమాటో, ఐటీసీ హెూటల్స్, మారుతీ సుజుకీ, ఐటీసీ, ఎంఅండ్ఎం, టైటాన్, ఏషియన్ పెయింట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టీ, ఎన్టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టెక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టపోయాయి.

# రైతులకు క్రెడిట్.. గ్రామాలకు బూస్ట్



ఆర్థిక వృద్ధికి కీలకమైన వాటిలో వ్యవసాయం ఒకటని బడ్జెట్ ప్రసంగంలో భాగంగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఆహార భద్రత లక్ష్యంతో.. సులభం గా రుణాలు అందేలా, వ్యవసాయ రంగంలో నిరుద్యోగితను పరిష్కరించేలా, వలసలు తగ్గించేలా, సాంకేతికతను మరింత అందుబాటులోకి తెచ్చేలా మంత్రి ప్రకటనలు చేశారు.

### పీఎం ధన ధాన్య కృషి యోజన..

తక్కువ ఉత్పాదకత, పంట దిగుబడి మధ్యస్థంగా ఉండే వెనకబడిన 100 జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం అందించే పీఎం ధన ధాన్య కృషి యోజన పథకాన్ని కేంద్రం ప్రకటించింది. దీనికింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయి. గోదాములు, నీటిపారుదల, రుణ సౌకర్యాల కల్పన, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిల్లో పండించిన పంట నిల్వలను పెంచడం ద్వారా 1.7 కోట్ల గ్రామీణ రైతులకు లబ్ధి చేకూర్చడం దీని లక్ష్యం. గ్రామీణ ఆర్థికవ్యవస్థకు ఊతమిచ్చేలా అవకాశాలను సృష్టించడమే లక్ష్యమని మంత్రి తెలిపారు. దీనిద్వారా పొట్టచేత పట్టుకొని వలస పోయేవారికి తగ్గించగలుగుతామని ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు.

### కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి పెంపు..

రైతులకు పంట సాగు కోసం పెట్టుబడులు అవసరమైనప్పుడు అధిక వడ్డీ రేట్లతో అప్పులు చేయకుండా తక్కువ వడ్డీకే సమయానుసారం రుణాలు అందిస్తాయి కిసాన్ క్రెడిట్ కార్డులు. దీని పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు నిర్మలమ్మ వెల్లడించారు. వ్యవసాయం, మత్స్య, పశుసంవర్ధక రంగాల్లో రైతులు, అవసరమైన పరికరాల కొనుగోలు, ఇతర ఖర్చులకు స్వల్పకాలిక రుణం పొందొచ్చు. దీంతో 7.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం కలగనుంది.

### పప్పుధాన్యాల కోసం ఆత్మనిర్భరత మిషన్..

వంట నూనెల్లో స్వయంసమృద్ధి కోసం ఎడిబుల్ ఆయిల్‌సీడ్ నేషనల్ మిషన్‌ను అమలుచేయనుంది. కంది, మినుములు, మసూర్‌లో స్వయంసమృద్ధి కోసం ఆరు సంవత్సరాల కాలానికి మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్‌ను ప్రభుత్వం తీసుకురానుంది. దీనికింద తమతో ఒప్పందాలు చేసుకున్న రైతుల నుంచి కేంద్ర ఏజెన్సీలు ఈ పప్పులను కొనుగోలు చేస్తాయి.

# కంకషన్ సబ్‌స్టిట్యూట్ వివాదం

## ఇప్పటి వరకు ఏం జరిగిందంటే?

**కంకషన్ సబ్‌స్టిట్యూట్.. ఈ పదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా నిలిచింది. ఈ స్థానంలో వచ్చిన ప్లేయర్ పెద్దగా ప్రభావం చూపించకపోతే అసలు చర్చే ఉండేది కాదు. కానీ, భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన పోరులో యువ పేసర్ హర్షిత్ రాణా అదరగొట్టేయడం.. టీమ్‌ఇండియా గెలవడంలో కీలకపాత్ర పోషించడం ప్రత్యర్థి జట్టు మాజీలకు కంటగింపుగా మారింది. సరైన విధానం పాటించలేదని ఆక్షేపించడం మొదలుపెట్టారు. అసలు ఎందుకు ఇలా అయింది? ఐసీసీ రూల్స్ ఏం చెబుతున్నాయి? గతంలో ఇలా 'కంకషన్'గా వచ్చిన ప్లేయర్లు అద్భుతాలు సృష్టించిన సందర్భాలు ఏమైనా ఉన్నాయా? వాటిపై ఓ లుక్కేద్దాం.**




ఇంగ్లండ్‌తో నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ విజయం కోసం పోరాడింది. ఓ దశలో ఓటమి తప్పదేమోనని అభిమానుల్లో ఆందోళన నెలకొంది. అప్పుడు బంతిని అందుకొన్న యువ పేసర్ హర్షిత్ రాణా తన తొలి ఓవర్‌లోనే డేంజరస్ ఆటగాడు లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వాత మరో రెండు వికెట్లు పడగొట్టాడు. భారత్ గెలుపు సంబరాలు చేసుకుంది. అంతకుముందే ఇంగ్లిష్ జట్టు సారథి జోస్ బట్లర్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో హర్షిత్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. అప్పుడే బట్లర్‌కు డౌట్ వచ్చి హర్షిత్ ఎందుకు వచ్చాడు? అని తమ కోచ్‌ను అడిగాడు. అతడు శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడని సమాధానం వచ్చింది. అతడు బౌలింగ్‌లోనూ సత్తా చాటడంతో ఒక్కసారిగా హర్షిత్ 'కంకషన్' రిప్లేస్‌మెంట్ తీవ్ర చర్చకు దారితీసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా తీసుకొనేందుకు ప్రతి జట్టుకూ అవకాశం ఉంది. దానినే టీమ్‌ఇండియా ఉపయోగించుకుంది.

### అసలేంటి కంకషన్ సబ్‌స్టిట్యూట్..?

గతంలోనూ, ఇప్పుడూ క్రికెట్‌లో సబ్‌స్టిట్యూట్ విధానం ఉంది. ఎవరైనా ఆటగాడు గాయపడితే అతడి ప్లేస్‌లో ఫీల్డింగ్ చేసేందుకు మాత్రమే ఛాన్స్ ఉండేది. ఆస్ట్రేలియా క్రికెటర్ ఫిలిప్ హ్యూస్ మరణం లాంటి ఉదంతాలు పునరావృతం కావద్దనే ఉద్దేశంతో ఐసీసీ కంకషన్ రూల్‌ను తీసుకొచ్చింది. బ్యాటర్ హెల్మెట్, తల, మెడ భాగంలో బంతి తాకినప్పుడు తప్పనిసరిగా ఫిజియోలు వచ్చి పరిశీలించాలి. కంకషన్ గాయానికి గురైన ప్లేయర్ ఆడలేని పరిస్థితి ఉంటే సబ్‌స్టిట్యూట్‌గా మరొకరిని తుది జట్టులోకి తీసుకునే వెసులుబాటు కల్పించింది. అప్పటికే సదరు కంకషన్‌కు గురైన ప్లేయర్ బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేసి ఉన్నా సరే కొత్తగా వచ్చే ఆటగాడు మొదటినుంచి మళ్లీ మొదలుపెట్టే వెసులుబాటు దక్కింది. కానీ, కంకషన్‌కు గురైన సమయంలో సదరు బౌలర్‌పై నిషేధం ఉంటే మాత్రం కొత్తగా వచ్చేవారు బౌలింగ్ చేయడానికి అనర్హులు. ఈ రూల్‌ను పలు జట్లు ఇప్పటికే వినియోగించుకున్న దాఖలాలను మనం చూశాం.

### అప్పుడు వారు..

భారత్ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వాడుకోవడం ఇదేమీ కొత్త కాదు. కానీ, హర్షిత్ మాత్రం ఇలా అరంగేట్రం చేయడమే విశేషం. 2020లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20లో రవీంద్ర జడేజా స్థానంలో చాహల్‌ను కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌గా భారత్ బరిలోకి దించింది. ఆ మ్యాచ్‌లో చాహల్ 3 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అప్పుడు కూడా జడేజా స్పిన్ ఆల్‌రౌండర్ కాగా.. చాహల్ స్పెషలిస్ట్ స్పిన్నర్. జడ్డూకు బదులు చాహల్ వచ్చి మ్యాచ్‌ను గెలిపించాడు. ఇక ఆస్ట్రేలియా ఆటగాడు మార్నస్ లబుషేన్ మాత్రం ఇలా కంకషన్ సబ్‌గా వచ్చి జట్టులో కీలక సభ్యుడిగా మారిపోయాడు. 2019 యాషెస్ సిరీస్‌లో రెండో టెస్టులో ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్టీవ్ స్మిత్ తలకు బంతి తాకడంతో బ్యాటింగ్ చేయలేకపోయాడు. ఆ పరిస్థితుల్లో వచ్చిన లబుషేన్ 59 పరుగులు చేసి జట్టును ఓటమి నుంచి తప్పించాడు. అప్పటికి లబుషేన్ పూర్తిస్థాయి బ్యాటర్ కాకపోవడం గమనార్హం. ఇప్పుడు మిడిలార్డర్‌లో అత్యంత కీలకంగా మారిపోయాడు. ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో తొలిసారి పాకిస్థాన్ ఈ కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌ను వినియోగించుకుంది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్‌లో పాక్ ఆల్‌రౌండర్ షాదాబ్ ఖాన్‌ను రనౌట్ చేసే క్రమంలో తలకు గాయమైంది. అతడికి బదులు ఉసామా మిర్‌ను కంకషన్‌గా తీసుకుంది. తన తొలి ఓవర్‌లోనే దక్షిణాఫ్రికా బ్యాటర్ వాన్‌డర్‌ను ఎల్బీ చేశాడు. షాదాబ్, మిర్ ఇద్దరూ లెగ్ బ్రేక్ స్పిన్నర్లే కావడం గమనార్హం.

### భారత్ తరఫున తొలి అరంగేట్రం..

అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఏడుగురు ఆటగాళ్లు కంకషన్ సబ్‌స్టిట్యూట్ రూల్‌తో అరంగేట్రం చేశారు. వీరిలో హర్షిత్ భారత్ తరఫున తొలి ప్లేయర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌తో నాలుగో టీ20లో భారత్ తొలుత బ్యాటింగ్ చేసింది. శివమ్ దూబె హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ, ఇన్నింగ్స్ 20వ ఓవర్‌లో ఓవర్టన్ వేసిన బంతి దూబె హెల్మెట్‌ను తాకింది. దీంతో అతడి స్థానంలో రాణాకు కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా అవకాశం దక్కింది. ఐసీసీ రూల్ ప్రకారం కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై మ్యాచ్ రిఫరీదే తుది నిర్ణయం. ఈ నిర్ణయంపై అప్పీల్ చేసే హక్కు ప్రత్యర్థి జట్టుకు ఉండదు.




## దూబెకు తలనొప్పి లక్షణాలు..

### అందుకే కంకషన్ సబ్‌స్టిట్యూట్ : మోర్నీ మోర్కెల్

ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో భారత్ జట్టు విజయం సాధించింది. శివమ్ దూబె స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన హర్షిత్ రాణా బౌలింగ్ చేశాడు. మూడు వికెట్లు తీసి జట్టు గెలుపులో కీలకపాత్ర పోషించాడు. దీంతో చివరివరకూ బ్యాటింగ్ చేసిన దూబెకు సడెన్‌గా ఎందుకు కంకషన్ అవసరమయ్యాడు? హర్షిత్‌ను ఎందుకు తీసుకున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సమాధానం ఇచ్చాడు. అలాగే షమీకి చివరి టీ20 మ్యాచ్‌లో ఆడించే అవకాశం ఉందని వెల్లడించాడు.

#### టీ20 మ్యాచ్‌లో ఎంట్రీపై వివాదం.. నాకూ అప్పుడే తెలిసింది: హర్షిత్ రాణా

"నాకు తెలిసి శివమ్ దూబె బ్యాటింగ్ సమయంలో హెల్మెట్‌కు బంతి తాకింది. ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో కాస్త తలనొప్పి లక్షణాలు మొదలైనట్లు తెలిపాడు. దీంతో అతడికి బదులు మరొకరి పేరును మ్యాచ్ రిఫరీకి తెలియజేశాం. సరైన సబ్‌స్టిట్యూట్ పేరును ఇచ్చాం. ఆ తర్వాత రిఫరీ నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో హర్షిత్ డిన్నర్ చేస్తున్నాడు. అతడు చాలా వేగంగా సిద్ధమై ఫీల్డింగ్‌కు వెళ్లాడు. అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఎవరినైనా ఆడించే అధికారం మాకు లేదు. మేం కేవలం పేరు ఇవ్వడం వరకే. ఆ తర్వాత మ్యాచ్ రిఫరీ నిర్ణయం తీసుకుంటారు. అది మా చేతుల్లో ఉండదు. రిఫరీ నుంచి అనుమతి రావడంతోనే ఆ ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకున్నాం" అని మోర్కెల్ తెలిపాడు.

#### షమీకి అవకాశం ఇస్తాం..

"మూడో టీ20 మ్యాచ్‌లో షమీ బౌలింగ్ చాలా బాగుంది. వార్మప్‌లోనూ చాలా చక్కగా బంతులేశాడు. దాదాపు 14 నెలల తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. తప్పకుండా తదుపరి మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే, ముమ్ముందు ఏం జరుగుతుందో చూడాలి. కానీ, జట్టులో అతడు ఉండటం చాలా ఉత్సాహంగా ఉంటుంది. కేవలం తన పనేంటో చూసుకోవడమే కాకుండా.. కుర్రాళ్లకు మార్గదర్శిగా నిలుస్తాడు. తన అనుభవాన్ని యువ ఆటగాళ్లతో పంచుకొంటాడు" అని మోర్నీ వ్యాఖ్యానించాడు.

## స్టేడియాల ఆధునికీకరణ అంశం..

### ఇక్కడా భారత్‌పై పీసీబీ చీఫ్ అక్కసు!



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోసిన్ నక్వీకి టీమ్‌ఇండియాపై అవాకులు, చవాకులు పేలడం ఓ పనైపోయింది. సందర్భం ఏదైనా సరే.. దానికి భారత్‌తో ముడిపెట్టడం గమనార్హం. తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ కోసం స్టేడియాలు ఎప్పటికి సిద్ధమవుతాయి? అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ భారత్‌పై ఆక్రోశం బయటపెట్టాడు. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. మైదానాలు ఇంకా సిద్ధం కాలేదని.. ఐసీసీ విధించిన గడువులోగా పనులు పూర్తికావడం కష్టమేనన్న వాదనా ఉంది. వాటన్నింటినీ కొట్టిపడేస్తూ.. ఫిబ్రవరి 7 నాటికల్లా గడాఫీ స్టేడియం సిద్ధమవుతుందని నక్వీ స్పష్టంచేశారు. "బయట నుంచి కామెంట్లు చేసే వ్యక్తులు తమ పరిధులను అతిక్రమిస్తున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. స్టేడియాలు ఇంకా సిద్ధం కాలేదని.. పాక్ నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ తరలిపోతుందని బోర్డర్‌కు అవతలి నుంచి కూడా వ్యాఖ్యలు వినిపించాయి. అయితే, పీసీబీ అధ్యక్షుడిగా భరోసా ఇస్తున్నా. ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా ట్రై సిరీస్‌ను కూడా ఘనంగా నిర్వహిస్తాం. మేం చేసే ఏర్పాట్ల గురించి ఎన్ని విమర్శలు వచ్చినా వెనకడుగు వేయం. రాత్రింబవళ్లు పీసీబీ అధికారులు కష్టపడుతున్నారు. అన్ని జట్లకూ ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నాం. వారి భద్రతకు మాది బాధ్యత. టోర్నీ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు లేకుండానే చూస్తున్నాం" అని వెల్లడించారు.

"ఫిబ్రవరి 16న లాహోర్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభ వేడుకలు నిర్వహించనున్నాం. గత సంప్రదాయాలకు భిన్నంగా ఈసారి కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్‌లు, ఫొటోషూట్‌లు ఉండవు. కొన్ని జట్లు ట్రావెలింగ్ షెడ్యూల్ కారణంగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రారంభోత్సవానికి సభ్య దేశాల క్రీడా మంత్రులతో పాటు అధికారులకు ఆహ్వానం పంపిస్తాం. ఆతిథ్యదేశంగా మా బాధ్యత అదే. అందులో భారత్ ప్రతినిధులూ ఉంటారు" అని నక్వీ తెలిపారు.

## సొంతగడ్డపై తేలిపోయిన లంకేయులు




శ్రీలంకతో జరుగుతోన్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో ఇన్నింగ్స్, 242 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో కంగారూలు 654 పరుగుల భారీ స్కోర్ చేయగా.. లంక బ్యాటర్లు రెండు సార్లు బ్యాటింగ్ చేసినప్పటికీ, లీడ్‌లోకి రాలేకపోయారు. సొంతగడ్డపై పర్యాటక జట్లను పరుగులు పెట్టించే లంకేయులు.. ఆస్ట్రేలియా జట్టు వంతు వచ్చేసరికి తేలిపోయారు. తొలి టెస్టులో ఆది నుంచే ఆస్ట్రేలియన్లదే పైచేయి. టాస్ గెలవడం దగ్గర నుంచి మొదలు పెడితే.. మ్యాచ్ ముగిసిన ఆఖరి బంతి వరకూ మ్యాచ్ ఏకపక్షంగా సాగింది. మూడో రోజు ఆటలో వరుణుడు ప్రత్యక్షమై.. రోజును పూర్తిగా తడుచిపెట్టిసి 'డ్రా' చేసుకునే అవకాశం కల్పించినా.. లంక బ్యాటర్లు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారు.

## అతడికి రంజీలు అవసరం లేదు..

# ఒంటరిగా వదిలేయండి

### కోహ్లీకి రాయుడి మద్దతు



టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 12 ఏళ్ల తర్వాత రంజీల్లో పునరాగమనం చేశాడు. పేలవ ఫామ్‌తో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న వేళ.. ఇందులో భారీగా పరుగులు చేస్తాడని ఆశించిన అభిమానులకు నిరాశే ఎదురైంది. రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ తరఫున ఆడిన విరాట్ చేసిన పరుగులు ఆరు మాత్రమే. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వెనుకేసుకొచ్చాడు. అతడికి రంజీలు అవసరం లేదని పేర్కొన్నాడు "ప్రస్తుతం రంజీల్లో ఆడాల్సిన అవసరం విరాట్‌కు లేదు. 81 సెంచరీలు చేసిన సమయంలో అతడి టెక్నిక్ బాగానే ఉంది. అది కొనసాగించడం మంచిది. ఎవ్వరూ అతడిపై ఒత్తిడి తీసుకురావొద్దు. అతడికి సమయం కావాలి. అతడి లోపల ఉన్న జ్వాల దానంతట అదే రగులుతుంది. అతడిపై మనం నమ్మకం ఉంచాలి. గౌరవించాలి. ముఖ్యంగా అతడిని ఒంటరిగా వదిలేయాలి" అంటూ రాయుడు తన ఎక్స్ ఖాతాలో కోహ్లీకి మద్దతుగా నిలిచాడు. ఇక రంజీ మ్యాచ్‌లో విరాట్ విఫలమైనప్పటికీ.. రైల్వేస్‌పై ఢిల్లీ ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. అతడికి రెండో సారి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అయితే.. విరాట్‌ను చూసేందుకు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియానికి పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడం విశేషం. ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కోహ్లీ తీవ్రంగా ఇబ్బంది పడ్డ విషయం తెలిసిందే. ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ బంతులను వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్‌ను సమర్పించుకుని విమర్శల పాలయ్యాడు.

### భద్రతా వైఫల్యం..

**విరాట్ కోసం మళ్లీ మైదానంలోకి దూసుకొచ్చిన ఫ్యాన్స్!**

విరాట్ కోహ్లీ రంజీ మ్యాచ్ ఆడటంతో ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానానికి అభిమానులు భారీగా తరలి వచ్చారు. బ్యాటింగ్‌లో విరాట్ తడబాటుకు గురైనప్పటికీ.. ఫీల్డింగ్‌ను చూసేందుకూ ఫ్యాన్స్ రావడం విశేషం. ఢిల్లీ క్రికెట్ సంఘం భారీగా భద్రత పెట్టినట్లు వార్తలు వచ్చాయి. వాస్తవ పరిస్థితిలోకి వచ్చేసరికి మాత్రం వైఫల్యం కనిపిస్తోంది. కోహ్లీ ఫీల్డింగ్ చేస్తుండగా ముగ్గురు అభిమానులు మైదానంలోకి దూసుకెళ్లారు. కోహ్లీ పాదాలను తాకేందుకు ప్రయత్నించారు. తొలి రోజు ఆటలోనే ఓ అభిమాని ఇలానే చేశాడు. దీంతో సోషల్ మీడియాలో ఆ వీడియోలు వైరల్‌గా మారాయి. వెంటనే గ్రౌండ్ సిబ్బంది, పోలీసులు వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అయితే, స్టార్ ప్లేయర్ విషయంలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించడంపై విమర్శలూ వస్తున్నాయి. రంజీ మ్యాచ్‌లో రైల్వేస్‌పై ఢిల్లీ ఇన్నింగ్స్ 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడో రోజు ఓవర్ నైట్ 334/7 స్కోరుతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఢిల్లీ 374 పరుగులకు ఆలౌటైంది. అనంతరం 133 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ఆడిన రైల్వేస్ 114 పరుగులకే ఆలౌటైంది. దీంతో విరాట్ కోహ్లీకి రెండో సారి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు.



# విశ్వక్‌సేన్ చిత్రానికి అరుదైన గౌరవం

విశ్వక్ సేన్ హీరోగా రూపొందిన చిత్రం 'గామి'. ఈ చిత్రంతో విద్యాధర్ కాగిత దర్శకుడిగా పరిచయమయ్యారు. చాందినీ చౌదరి కథానాయిక. గతేడాది విడుదలైన ఈ చిత్రం తాజాగా అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ రోటర్‌డామ్ 2025కు ఇది అధికారికంగా ఎంపికైంది. ఫిబ్రవరి 9వ తేదీ వరకూ జరగనున్న ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. దీనిపై చిత్ర బృందం ఆనందం వ్యక్తంచేసింది. ఎపిక్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా 'గామి' రూపొందింది. విశ్వక్‌సేన్ అఘోరా పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. శంకర్ (విశ్వక్ సేన్) ఓ అఘోరా. తనెవరు.. గతమేంటి.. అనే విషయాలేం గుర్తుండవు. పైగా మనిషి స్పర్శను తట్టుకోలేని ఓ అరుదైన వ్యాధితో బాధ పడుతుంటాడు. దీంతో తోటి అఘోరాలంతా అతడిని శాపగ్రస్థుడుగా భావించి ఆశ్రమం నుంచి వెలివేస్తారు. ఈక్రమంలో తనని తాను తెలుసుకునేందుకు అన్వేషణ మొదలుపెడతాడు శంకర్. తన సమస్యకు పరిష్కారం హిమాలయాల్లోని ద్రోణగిరి పర్వతశ్రేణుల్లో 36 ఏళ్లకు ఒకసారి వికసించే మాలిపత్రాల్లో ఉందని ఓ స్వామీజీ ద్వారా తెలుసుకుంటాడు. అక్కడికి చేరుకోవాలంటే.. ఎన్నో ప్రమాదాలను దాటుకొని వెళ్లాలి. వాటన్నింటినీ లెక్క చేయకుండా డాక్టర్ జాహ్నవి (చాందిని చౌదరి)తో కలిసి అక్కడికి బయలుదేరుతాడు. ఆ తర్వాత ఏమైంది? మాలిపత్రాలు సాధించే క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లేంటి? దేవదాసి దుర్గ (అభినయ) కూతురు ఉమ (హారిక) జ్ఞాపకాలు.. అతడిని ఎందుకు వెంటాడుతుంటాయి? వాళ్లతో శంకర్‌కు ఉన్న సంబంధం ఏంటి? అనే ఆసక్తికర విశేషాలతో 'గామి'ని చిత్రీకరించారు. వేసవి కానుకగా మార్చి 8న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది.



# సాయిపల్లవికి విశ్రాంతి సూచించిన వైద్యులు

సాయిపల్లవి అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి తెలిపారు. ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్ర మానికి ఆమె హాజరుకాకపోవడంపై ఆయన స్పందించారు. "సాయిపల్లవి కొన్ని రోజుల నుం చి జ్వరం, జలుబుతో ఇబ్బంది పడుతున్నారు. అయి నప్పటికీ ఆమె సినిమాకు సంబంధించిన పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వై ద్యులు ఆమెకు కనీసం రెండు రోజుల పాటు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేక పోయారు" అని తెలిపారు. నాగచైతన్య - సాయిపల్లవి జంటగా చందు మొండేటి రూపొందించిన చిత్రం 'తండేల్'. 'లవ్ స్టోరీ' తర్వాత సాయిపల్లవి - చైతన్య కలిసి నటిస్తోన్న చిత్రమిది. వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఈ ప్రేమకథలో రాజుగా నాగచైతన్య, బుజ్జితల్లిగా సాయిపల్లవి సందడి చేయనున్నారు. బన్నీవాసు నిర్మాత. అల్లు అరవింద్ సమర్పకులుగా వ్యవహ రిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, ప్రచార చిత్రాలు ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకున్నాయి. ఫిబ్రవరి 7న ఈ సినిమా విడుదల కానుంది.

# రష్మిక డెడీకేషన్‌కు హాట్సాప్ : విక్కీకౌశల్

మరాఠీ యోధుడు ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ప్రాజెక్ట్ ఛావా. బాలీవుడ్ స్టార్ యాక్టర్ విక్కీకౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. రష్మిక ఇందులో మహారాణి యేసుబాయి పాత్రలో నటిస్తోంది. ఈ మూవీ ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా విక్కీకౌశల్ అండ్ రష్మిక టీం రీసెంట్‌గా హైదరాబాద్‌కు వచ్చేసిందని తెలిసిందే. అయితే కాలుకి గాయంతో కొన్ని రోజులుగా బెడ్ రెస్ట్‌లో ఉందని తెలిసిందే. నడవలేని స్థితిలో విశ్రాంతి తీసుకోవాల్సిన రష్మిక మందన్నా.. అదేమీ పట్టించుకోకుండా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది. విక్కీ కౌశల్ సాయంతో వీల్ ఛైర్‌లో ఈవెంట్‌కు వచ్చిన రష్మికమందన్నాకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రష్మిక మందన్నా సంప్రదాయ పద్ధతిలో విక్కీ కౌశల్‌కు హారతి పట్టి నుదుట బొట్టు పెట్టింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ వీల్‌ఛైర్‌లో ప్రమోషన్స్‌లో పాల్గొంటుండటంతో రష్మికమందన్నా ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌కు, డెడికేషన్‌కు అందరూ ఫిదా అవుతున్నారు. ఈ చిత్రాన్ని మ్యాడ్‌డాక్ ఫిల్మ్స్ పతాకంపై దినేశ్ విజన్ నిర్మిస్తున్నాడు. రష్మిక మందన్నా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉంది. శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తుండగా.. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.





# మూడో పెళ్లికి అమీర్‌ఖాన్ సిద్ధం



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

# వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## సమంత ఆగ్రహం

తోటి విద్యార్థుల ర్యాగింగ్ తట్టుకోలేక కేరళకు చెందిన ఓ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ కలచివేస్తోంది. దీనిపై నటి సమంత తాజాగా స్పందించారు. బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన గురించి తెలిసి తాను షాకైనట్లు చెప్పారు. "ఇది 2025.. అయినప్పటికీ ద్వేషం, విషంతో నిండిన కొంతమంది వ్యక్తుల కారణంగా ఓ బాలుడు తన జీవితాన్ని కోల్పోయాడు. హేళనగా చూడటం, ర్యాగింగ్ వంటివి ఎంతటి ప్రమాదకరమో ఈ ఘటన తెలియజేస్తోంది. మన దగ్గర కఠినమైన ర్యాగింగ్ చట్టాలు ఉన్నాయి. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి చెబితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తోందోనని చాలామంది విద్యార్థులు మౌనంగా బాధపడుతూ ఉన్నారు. మనం ఎక్కడ విఫలం అవుతున్నాం. ఈ ఘటనపై సంతాపం తెలియజేయడమే కాదు.. కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయాలి. అధికారులు ఈ ఘటన గురించి క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుకుంటున్నా. నిజానిజాలు బయటకు వస్తాయని ఆశిస్తున్నా. ఆ విద్యార్థికి న్యాయం జరగాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే, ఎదుటి వారినుంచి బెదిరింపులు, వేధింపులు, అవమానకర చర్యలు ఎదురైతే వాటి గురించి బయటకు మాట్లాడాలి. అలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు సపోర్ట్‌గా నిలవండి" అని సమంత తెలిపారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్ట్ పెట్టారు. మరోవైపు, కీర్తి సురేశ్ కూడా దీనిని ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. ఆ బాలుడికి న్యాయం జరగాలని కోరారు. బాధ్యులను వెంటనే గుర్తించి.. తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనవరి 15న చోటుచేసుకున్న ఈ ఘటన ఆ రాష్ట్రంలో తీవ్ర చర్చకు దారితీసింది. తోటి విద్యార్థుల వేధింపులు, అవమానకర చర్యలు తట్టుకోలేక ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. తమ కుమారుడు ఎదుర్కొన్న ఇబ్బందికర పరిస్థితులను తెలియజేస్తూ విద్యార్థి తల్లి ఇటీవల సోషల్‌మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. దీంతో ఈ ఘటన అందరినీ కలచివేసింది. ర్యాగింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతో ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. బాధ్యులకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు.